జై శ్రీమన్నారాయణ!

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి శ్రీముఖత

# శ్రీమద్భాగవత సప్తాహం

**01 -04-2026 To 08-04-2026**



# శ్రీ కృష్ణ లీలామృతం

(దశమ స్కంధం)

కార్యస్థలము : హోటల్" హైడ్ అవే " రుక్మిని విహార్ , వృందావన్

జైశ్రీమన్నారాయణ!



జగదాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే...



# శ్రీమద్భాగవత సప్తాహము

## (దశమస్కంధం - శ్రీకృష్ణ లీలామృతం)

## (1-04- 2026 నుండి 8-04-2026 వరకు)

ప్రియ భగవద్బంధువులారా!

**"జన్మ కర్మ చ మే దివ్యం"** నా జన్మ, నా లీలలను ఉన్నది ఉన్నట్లుగా తెలుసుకున్నవాడు మళ్ళీ దు:ఖాలను పొందే శరీరాలు పొందడు. ఉత్తమ స్థానమైన పరమపదాన్ని పొంది ఎప్పుడూ ఆనందాన్నే పొందుతాడు అని శ్రీకృష్ణుడు భగవద్గీతలో తెలిపాడు.

భగవంతుని లీలను తెలిపే శ్రీమద్భాగవత గ్రంథము 18వేల శ్లోకాలతో, 12 స్కంధాలు కల్గి ఉంటుంది . అవతార సమాప్తి చేస్తూ శ్రీకృష్ణుడు తన తేజస్సును భాగవత గ్రంథంగా లోకానికి అందించాడు. ద్వాదశ స్కంధాలు కల భాగవతము సాక్షాత్తు శ్రీకృష్ణుడే.
**ఈ కథలను శ్రద్ధతో వింటే గ్రహబాధలే కాదు, సాంసారిక బంధాలు తొలిగి సుఖాన్ని పొందుతారు.**

పాపాత్ముడైన దుంధుకారి, శాపగ్రస్తుడైన పరీక్షిన్నరేంద్రుడు... ఇలా ఎందరో భాగవత కథా శ్రవణంతో ముక్తిని పొందారని పురాణాలు తెలుపుతున్నాయి. శ్రీమద్భాగవతం వినాలనే కోరిక ఉంటేనే శ్రీకృష్ణుడు మన హృదయంలో ప్రవేశిస్తాడు. **" సద్యో హృద్య వరుధ్యతే 2 త్ర కృతిభి: శుశ్రూషుభి: తత్క్షణాత్".** అలాంటిది సాక్షాత్తు శ్రీకృష్ణుని లీలలకు ఆలవాలమైన బృందావనంలో, జగదాచార్యులైన అపర రామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే సాగే సప్తాహం శ్రవణం చేస్తే ఇంక ఎంత ఫలమో ఆలోచించండి.

ఈ కార్యక్రమం 01-04- 2026 నుండి 08-04-2026 వరకు శ్రీపరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ చతుర్దశి నుండి చైత్ర కృష్ణ షష్టి వరకు జరుగ నున్నది. దేశ కాల మానాలు చూచి నాటే విత్తనం ఎలా ఫలిస్తుందో, అలాగే కాలాన్ని చూద్దామా... చైత్రమాసము. స్థానమా... సాక్షాత్తు శ్రీకృష్ణుడు తన లీలారసాన్ని అందించిన బృందావనం. భాగవతాన్ని అందించే వక్త సాక్షాత్తు **పరమహంస పరివ్రాజకులు, జగదాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు.** శ్రీకృష్ణుని గీత అర్జునుని కార్యోన్ముఖునిగా చేసినట్లు ఆచార్యోపదేశము మనకు అందించే ఫలం చెప్పనలవి కాదు. శ్రీమద్భాగవతంలో **" ముఖారవిన్దం దశమం ప్రఫుల్లమ్"** దశమ స్కంధము శ్రీకృష్ణుని వదనారవిన్దము. మన ఆచార్యులు శ్రీకృష్ణ లీలారస మాధుర్యాన్ని మనందరికీ అందిస్తున్నారు. భావుకులు, రసజ్ఞులైన భక్తులందరూ విచ్చేసి, భాగవతామృతాన్ని పానం చేయగలరని ఆహ్వానిస్తున్నాము.

బృందావనంలో **01-04-2026 నుండి 08-04-2026 వరకు** శ్రీమద్భాగవత సప్తాహ ప్రయుక్త శ్రీమదష్టాక్షరీ ఏక కుండాత్మక మహా యజ్ఞము హవనము నిర్వహిస్తున్నారు.

ఈ సప్తాహంలో పాల్గొనే భక్తులందరూ 31-03-2026 మంగళవారం నాడు ఉదయానికే బృందావనమునకు చేరుకోగలరు.

భక్తులందరికీ ఆహ్వానము. జై శ్రీమన్నారాయణ!

జైశ్రీమన్నారాయణ!



# శ్రీమద్భాగవత సప్తాహము



## (దశమస్కంధం - శ్రీకృష్ణ లీలామృతం)

1) 31-03-2026 మంగళవారం ( పూజ్య చిన్న జీయర్ స్వామి వారు బృందావనం వేంచేయనున్నారు కావునా స్వామి వారిని మేళతాళాలతో మనమందరం కలిసి స్వాగతిద్దాం...!)

31-03-2026 తేదీన మధుర  రైల్వే స్టేషన్ నుండి బృందావనంకు మరియు 09-04-2026 తేదీన బృందావనం నుండి మధుర రైల్వే స్టేషన్‌కు బస్‌ల ద్వారా ఉచితముగా మధ్యానం 1:00గం.లకు ప్రయాణం ఏర్పాటు చేయబడును. ఢిల్లీ ఎయిర్‌ఫోర్ట్ నుండి బృందావనమునకు కార్లు, బస్‌లు ఎవరికి వారే ఏర్పాటు చేసుకోగలరు.

ప్రతి కార్యక్రమము నిర్ణయించిన సమయానికి ఖచ్చితంగా ఆరంభింపబడును. కావున సమయపాలనను, నిశబ్దాన్ని,  క్రమశిక్షణను తప్పనిసరిగా ప్రతిఒక్కరు పాటించవలెను.

సమయానుకూలంగా నిర్దేశించిన సమయాలలో, కార్యక్రమాలలో ఏదైనా మార్పులు ఉన్నచో అప్పుడు మీకు తెలియచేయబడును. కావున సహకరించవలెను.

స్థలాభావము వలన మరియు వసతుల ఏరాట్లు దృష్ట్యా కేవలం తమ పేర్లు రిజిస్టర్ చేయించుకున్న వారికి మాత్రమే అవకాశము కలదు. కావున ఇందుకు సంబంధించిన నియమాలను ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాటించవలెను.

ఇదిగాక రిజిస్టరు చేసుకోకుండా ఎవరికి వారు వస్తే, స్థలాభావము వలన ఎట్టి అవకాశం ఉండదని సవినయంగా తెలియచేస్తున్నాము. కావున దయచేసి భక్తులు మాతో పూర్తిగా సహకరించగలరు.

**గమనిక :-** బృందావనంలో కళ్ళజోళ్ళు, కోతులు ఎత్తుకెళ్ళతాయి. కావున దేవాలయాలకు, షాపింగ్‌కి వెలుతున్నప్పుడు కళ్ళజోళ్ళు, పర్సులు జాగ్రత్త పరచుకోగలరు.  అమూల్యమైనవి అనగా బంగారు ఆభరణాలు, అధికమొత్తం ధనం తీసుకురాకూడదు.
మీ మందులు ఎప్పుడు మీవెంట ఉంచుకోగలరు. మీకు మా ద్వారా ఇచ్చే గుర్తింపు ఐ.డి కార్డు వెంట ఉంచుకోవలెను.
మీరు బయటకు వచ్చినప్పుడు గదితాళం వేసుకొని రాగలరు. మీ గదులు మీరు ఉన్నప్పుడు మాత్రమే శుభ్రము చేయించుకోగలరు.
మీ సామాన్లకు మీదే పూర్తి బాధ్యత. హోటలు రూమ్ తాళంచేతులు పోగొట్టినా, రూములో ఏదైనా నష్టపరచినా, హోటల్ యాజమాన్య నియమాలకు మీరే బాధ్యులు.

జైశ్రీమన్నారాయణ!





# శ్రీమద్భాగవత సప్తాహము

## (దశమస్కంధం - శ్రీకృష్ణ లీలామృతం)

**ముఖ్య గమనిక** - భక్తులు స్వతంత్రంగా ఎవ్వరికి వారు వసతులు ఏర్పాటు చేసుకొని వచ్చిన ప్రవేశం ఉండదని గమనించగలరు.
ఇక్కడి కార్యక్రమ స్థలమందు కేవలం సీటింగ్ కెపాసిటీ ఉన్నంత వరకే రిజిస్ట్రేషన్ చేయబడినది.
కావున రిజిస్టర్ చేసుకోకుండా లేదా తెలియక వచ్చినా ఆడిటోరియం లోపలికి వారు అనుమతించరు.
దయచేసి సహకరించ ప్రార్థన. హేండ్ టాగ్, తిరుమల దర్శన చేతి టాగ్‌లాంటిది. రిజిస్టర్ చేసుకున్న వారి చేతులకు వేయబడును.అందువల్ల బృందావన యాజమాన్యం వారు డిజిటల్ చెక్ ద్వారానే లోపలికి అనుమతించెదరు.
ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించగలరు.

## Train Timings

**12723 Telangana SF Exp. Departure 6.00 am. from Hyd. Nampalli and reach next day mathura on morning 5.05 am**
**From Mathura Departure 5.30 pm.and reach next day 5.10pm at Nampalli**

సమయానుకూలంగా ట్రైన్ టైమింగ్స్, ఫ్లైట్ టైమింగ్స్ మారవచ్చును. కావున మీరు ఎప్పటికప్పుడు డిపార్ట్‌మెంట్స్ ద్వారా తెలుసుకోగలరు.

1) మీ వస్తువులకు పూర్తి బాధ్యత మీదే . 2) మీకు బృందావనంలో ఏదైనా ఇబ్బంది కలిగితే మన హెల్ప్‌డెస్క్ దగ్గర తెలియచేయగలరు. 3) మీరు బృందావనంలో మరియు పరిసరాలలో చూడవలసిన క్షేత్రాల వివరాలు మీరు వచ్చిన వెంటనే హెల్ప్‌డెస్క్ దగ్గర మీ కిట్ ద్వారా తీసుకోగలరు. వాలంటీర్స్ సూచనలను తప్పనిసరిగా ప్రతిఒక్కరు పాటించవలెను. వారిని గౌరవించవలెను.

**1-04-2026 నుండి 8-04-2026 వరకు**

## శ్రీమద్భాగవత సప్తాహ ప్రయుక్త శ్రీమద్ అష్టాక్షరీ ఏక కుండాత్మక మహాయజ్ఞం

| | | |
|---|---|---|
| సర్వ కైంకర్య సేవ | - | 11,00,000/- (స్వర్ణ డాలర్) |
| ఏక కుండ హవనం, 7 రోజులు | - | 5,00,000/- (స్వర్ణ డాలర్) |
| యజ్ఞ యాజమాన్యం, 1 రోజుకు | - | 1,00,000/- (వెండి డాలర్) |
| ఆచార్యసేవ | - | 1,11,000/- (వెండి డాలర్) |
| తదీయారాధన,1రోజుకు | - | 1,00,000/- (వెండి డాలర్) |
| యజ్ఞ సంకల్పము, 7 రోజులు | - | 18,000/- (వెండి డాలర్) |
| యజ్ఞ సంకల్పము, 1 రోజుకు | - | 5,100/- (వెండి డాలర్) |
| గోపూజ, 7 రోజులు | - | 5,100/- (వెండి డాలర్) |
| చప్పన్(56) భోగ్,ఒక భోగ్‌కు (శ్రీకృష్ణ అవతరణ శుభసందర్భముగా) | - | 5,100/- (వెండి డాలర్) |
| రుక్మిణి కళ్యాణం | - | 5,100/- (వెండి డాలర్) |
| గోపూజ, 1 రోజుకు | - | 1,100/- (డాలర్) |

జైశ్రీమన్నారాయణ!

జగదాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే...

# శ్రీమద్భాగవత సప్తాహము

(దశమస్కంధం - శ్రీకృష్ణ లీలామృతం)

31-03-2026 నుండి 8-04-2026 వరకు

## కార్యక్రమ వివరాలు

1) 31-03-2026 తేదీన పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ఆగమనం. మేళ తాళాలతో స్వాగతం.

2) పూజ్య స్వామీజీ తో సహా యమునా నది జలాల కలశ సహిత శోభాయాత్ర.

3) ప్రతిరోజు ఉదయం 6.00 గం॥ల నుండి 8.00 గం॥ల వరకు శ్రీస్వామివారి భాగవత శ్రీకృష్ణ మహిమ అనుగ్రహ భాషణం తదుపరి తీర్థ గోష్ఠి.

4) సాయంత్రం 5.30 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం. 6.00 గం॥ల నుండి 8.00 గం॥ల వరకు శ్రీస్వామివారి అనుగ్రహ భాషణం. తదుపరి ప్రతినిత్యం హారతి, కోలాటాలు

5) శ్రీకృష్ణ జననం సందర్భముగా 56 భోగ ప్రసాదాలు

6) శ్రీరుక్మిణి కళ్యాణం

7) ప్రతిరోజు కృష్ణ భగవానుని మహా ప్రసాదాన్ని ఉదయం బాలభోగంగా, మధ్యాహ్నం, సాయంత్రం మరియు రాత్రికి స్వీకరిద్దాం.

8) దేవాలయాల సందర్శన, ప్రతిరోజు ఉదయం బాలభోగం తీసుకొని వెళ్ళరావచ్చు.

**ముఖ్య గమనిక -** ఉదయం 5.45 గం॥ల లోపు, సాయంత్రం 5.15 గం॥ల లోపు ఆడిటోరియంలో మీమీ సీట్లలో కూర్చోవలెను. ఆ తదుపరి ఆడిటోరియం తలుపులు మూసివేయబడును. సమయ పాలన, క్రమశిక్షణ ప్రతి ఒక్కరు పాటించవలెను. సమయానుసారంగా మీకు విషయాలు తెలుపగలము.

జైశ్రీమన్నారాయణ!

# వసతుల వివరములు

## 31-03-2026 నుండి 8-04-2026 వరకు

బి1 - 2 బెడ్స్ రూమ్ రూ. 51,000/- ఒక్కొక్కరికి

సి3 - 3 బెడ్స్ రూమ్ రూ. 40,000/- ఒక్కొక్కరికి

సి4- 4 బెడ్స్ రూమ్ రూ. 40,000/- ఒక్కొక్కరికి

సి5 - 3 బెడ్స్ రూమ్ రూ. 25,000/- ఒక్కొక్కరికి

గమనిక - పై గ్రూపులలోని గదులలో ఒక్కరిగా వచ్చిన యెడల ఇతర భక్తులతో కలిసి ఉండవలెను.
8-04-2026 తేది మధ్యాహ్నం 12 గం॥ల లోపు మీ గదులు హోటల్ వారికి అందచేయవలెను.
ఆలస్యమైనచో అదనపు రుసుమును మీరే హోటల్ యాజమాన్యానికి చెల్లించవలెను.

త్వరలోనే మీ ఫోన్ నెంబరుకు మా ద్వారా మీ రిజిస్టరు నెంబరును మిగతా వివరములను తెలుపగలము.
మీకు బృందావనంలో ఐడి కార్డు, హేండ్ టాగ్ అందచేయబడును.

ఒక్కటి లేదా కొద్ది రోజుల గురించి రాదలచుకున్న, పూర్తిమొత్తం చెల్లించి రిజిస్టరు చేసుకున్నవారు మాత్రమే రాగలరు.
వసతులు మరియు దారి నిర్దేశన విషయములో మా కార్యకర్తల సూచనలను పాటించి సహకరించగలరు.

**పై విధంగా వసతులు ఏర్పాటు చేయబడినది.**
**మీరు కైంకర్యం చేసిన రసీదు తప్పనిసరిగా తీసుకుని రాగలరు.**

## ఈ భాగవత సప్తాహములో సేవల వివరములు

1) తదీయారాధన
2) యజ్ఞశాల
3) ప్రవచన మండపం
4) భక్తుల నివాసాల చెంత ఏర్పాట్లు
5) పరిసరాల శుభ్రత పరిశీలించుట
6) భక్తులకు తగు సూచనలు చేయుట
8) గోసేవ
9) మరికొన్ని సేవలు

- మీరు ఏ సేవను చేయదలచుకున్నారో సూచించండి.
- తదుపరి కార్యకర్తలకు అందచేయు సేవలను కమిటీ నిర్ణయించును.
- అందుకు పూర్తి సమ్మతి ఉన్నవారు మాత్రమే వారి సుముఖతను తెలుపవలెను.
- క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటించవలెను.
- కార్యకర్తలందరికి గోసేవ ఉచితముగా ఏర్పాటు చేయబడును.


**ఆంధ్రప్రదేశ్**

1. ఎమ్.ఎస్.ఎస్.ఆర్. వర్మ - 9989819666
2. డి.కె. విద్యాసాగర్ - 7981458801

**తెలంగాణ**

1. పి. పద్మనాభరావు - 9849448201
2. ఎ భాస్కర్ రావు - 9859508262
3. సుమన్ - 9493742951